వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 144
పేజీలు : 08 | వెల: రూ.5/-
శనివారం
మార్చి 01, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

# కాకతీయుల పేరు పెట్టాలి

**అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేయాలి**

**బీఆర్ఎస్ నాయకుడు రాకేష్ రెడ్డి**



8లో..



2లో..

# ఒక్కటవుతున్న పద్మశాలీలు







- కులానికి సేవ చేసేందుకు ముందుకొస్తున్న యువత
- స్థానిక సంస్థల్లో సత్తా చాటేలా అడుగులు
- 9న హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మహాసభ
- ఓరుగల్లులో ముగిసిన సన్నాహక సమావేశం

భారత దేశ స్వాతంత్రోద్యమానికి వెన్నెముకగా నిలవడంతోపాటు చట్టసభల్లో గొంతెత్తి చాటిన నేతన్నలు కాలక్రమేణా తమ ప్రాబల్యాన్ని కోల్పోతూ వచ్చారు. 1952లో ఏర్పడిన తొలి అసెంబ్లీలో కొండా లక్ష్మణ్ బాపూజీ, గంగుల భూమయ్య, పెండెం వాసుదేవ్ ముగ్గురు పద్మశాలీలు ప్రాతినిధ్యం వహించగా ప్రస్తుతం ఒక్కరంటే ఒక్కరు కూడా లేకపోవడం విచారకరం. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో పద్మశాలీలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నప్పటికీ రాజకీయ రంగంలో శూన్యత కనిపిస్తోంది. దీంతో కళ్లు తెరిచిన పద్మశాలీలు హక్కులకోసం ఏకతాటిపైకి వస్తున్నారు. కదం తొక్కి మా హక్కులు మాకే కావాలంటూ నినదిస్తున్నారు. స్థానిక సంస్థల్లో సత్తా చాటేలా అడుగులు వేస్తున్నారు. కులానికి సేవ చేసేందుకు యువత కూడా ముందుకు రావడంతో మరింత బలం చేకూరుతోంది. నేటి సమాజంలో మన స్థానమెక్కడ..మన హక్కులేంటి తదితర అంశాలను అందరికీ తెలియజేయడమే లక్ష్యంగా ఈ నెల 9న హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించనున్న మహాసభకు భారీ సంఖ్యలో తరలి వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి



2లో..



# మోడీ గిఫ్ట్..

## మామునూరుకు ఎయిర్ పోర్ట్

- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్
- ప్రధాని చిత్ర పటానికి పుష్పాభిషేకం



2లో..

# దశాబ్దాల కళ సాకారం

- ఫలించిన రేవంత్ రెడ్డి మంత్రాంగం
- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు



# భద్రకాళి ఆదాయం రూ.66 లక్షలు

వరంగల్ మహా నగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేశస్థానం ఆదాయం రూ.66 లక్షలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి తెలిపారు. శనివారం ఆలయ ప్రాంగణంలో హుండీల లెక్కిపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో విదేశీ కరెన్సీ కూడా అభించినట్లు పేర్కొన్నారు. హుడీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ అధికారి ప్రసాద్ పర్యవేక్షించగా ప్రధానార్చకులు భద్రకాళి శేషు, 90 మంది శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు, 60 మంది శ్రీ వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

-వరంగల్ వాయిస్, వరంగల్

# ఒక్కటవుతున్న పద్మశాలీలు





- కులానికి సేవ చేసేందుకు ముందుకొస్తున్న యువత
- స్థానిక సంస్థల్లో సత్తా చాటేలా అడుగులు
- 9న హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మహాసభ
- ఓరుగల్లులో ముగిసిన సన్నాహక సమావేశం

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** బీసీలలో అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలంతా సరియైన గుర్తింపు, గౌరవం, సమన్యాయంకోసం ఒక్కటవుతున్నారు. ఆత్మగౌరవ నినాదంతో ఏర్పడిన తెలంగాణలో తమ సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. ఇదివరకటిలా కాకుండా నిర్ణయాలు తీసుకునే స్థానంలో మనం ముందుందాం అంటూ నినదిస్తున్నారు. నేతన్నల వలసలు ఆపడంతో పాటు పారిశ్రామికీకరణతో చతికిల పడిన నేత పరిశ్రమను పరిరక్షించుకుందామంటూ ప్రతిన భూనుతున్నారు. నేతన్నల బతుకుల్లో వెలుగులు నింపాలంటే రాజకీయ సాధికారత దిశగా అడుగులు వేయాలంటున్నారు. అందులో భాగంగానే పద్మశాలలను ఏకం చేయడమే లక్ష్యంగా ఈ నెల 9న హైదరాబాద్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో మధ్యాహ్నం 1 గంటకు మహాసభకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## 8న ప్రతినిధులు సభ..

పద్మశాలీల ఉజ్వల భవిష్యత్ కోసం అందరూ ఏకం కావాల్సిన ఆవశ్యకతను గుర్తించారు. నిర్ణయాలు తీసుకునే దగ్గర, శాసనాలు తయారు చేసే సభల్లో మన ప్రాతినిధ్యం ఉండేలా కృషి చేస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా ఒక్కటిగా నిలుస్తున్నారు. మన హక్కుల సాధన కోసం ఏకతాటిపైకి రావాల్సిన ఆవశ్యకత ఉందంటున్నారు. అందులో భాగంగానే ఈ నెల 8న హైదరాబాద్ నారాయణగూడలోని పద్మశాలి భవన్ లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతినిధులతో సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 9న జరుప తలపెట్టిన మహా సభ విజయవంతానికి చేపట్టాల్సిన వ్యూహాలను ఈ ప్రతినిధుల సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకోనున్నారు.

## రాజకీయ ప్రాతినిధ్యం..

సమాజంలోని ప్రతి ఒక్క పద్మశాలి న్యాయం కోసం ఎలుగెత్తి చాటాల్సిన సమయం ఆసన్నమైంది. రాజకీయంగా ప్రతినిధ్యం వహించినపుడే నేతన్నల బతుకుల్లో వెలుగులు నిండుతాయని అందరూ గుర్తించారు. జనాభా దామాషా ప్రకారం పద్మశాలీలు అసెంబ్లీలో కనీసం 10 మంది, కౌన్సిల్ లో ఐదుగురు, పార్లమెంట్ లో ముగ్గురు ఉండి తీరాలంటున్నారు. అలాగే గ్రామ పంచాయతీలోని వార్డు సభ్యుడిని మొదలుకొని రాజ్యసభ సభ్యుడి వరకు అన్ని ప్రాంతాల్లో పద్మశాలీలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు సీట్లు, టికెట్లు కేటాయించేలా ఒత్తిడి తీసుకు వచ్చేలా నిర్ణయాలు చేస్తున్నారు.

## ఓరుగల్లులో సన్నాహక సమావేశం..

నేను సైతం సమాజానికి, పద్మశాలి కులానికి సేవ చేద్దామనే ఆలోచనకు మన పద్మశాలి కులస్తులు రావాలని అప్పుడే మనకు మన కులానికి ప్రయోజనం చేకూరుతుందని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందకట్ల స్వామి అన్నారు. ఈ నెల 9న హైదరాబాదులో నిర్వహిస్తున్న అఖిల భారత పద్మశాలి సంఘం మహాసభను విజయవంతం చేసేందుకు జిల్లాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఉమ్మడి వరంగల్, హనుమకొండ జిల్లాల సన్నాహక సమావేశాన్ని రాష్ట్ర నాయకులు గుండు ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మేయర్ గుండు సుధారాణి–ప్రభాకర్ దంపతులు జాతీయ, రాష్ట్ర నాయకులకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం మేయర్ సుధారాణి మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి చేయలేని పనిని సీఎం రేవంత్ రెడ్డి చేశారన్నారు. కులగణన చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ ధైర్యం ఎవరూ చేయలేరని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కుల బలం చాటాలని, పద్మశాలిలు ఐక్యంగా ఉంటూ సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలోనూ వరంగల్, కరీంనగర్ జిల్లాలే ప్రధాన భూమిక పోషించాయని గుర్తుచేశారు. సభ సక్సెస్ కోసం మనమంతా పాటు పడాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి మాట్లాడుతూ మన పద్మశాలి కులస్తుల దగ్గర డబ్బు, చదువు, తెలివి ఉన్నప్పటికీ రాజకీయంగా రాణించడం లేదని రాజకీయంగా రాణిస్తూ కుల బలాన్ని చాటాలనే ఉద్దేశంతో ఈ సభను నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి పద్మశాలీలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 250 బస్సులను ఏర్పాటు చేస్తున్నామని 25 వేల మందితో సభను నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నామని పద్మశాలి కులస్తులు సభ సక్సెస్ కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంచంద్రరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, తెలంగాణ ప్రాంత ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, రాష్ట్ర నాయకులు తవుటం రవీందర్, యువజన సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పోరాండ్ల కృష్ణ ప్రసాద్, కందికట్ల ప్రశాంత్, కేదాశి వెంకటేశ్వర్లు, గడ్డం భాస్కర్, డిఎస్ మూర్తి, కుసుమ సతీష్, వంగ సూర్యనారాయణ, గడ్డం కేశవమూర్తి, పులికంటి రాజేందర్, సత్యనారాయణ, జిల్లా నాయకులు కుల బాంధవులు పాల్గొన్నారు.

# మోడీ గిఫ్ట్..

- మామునూరు ఎయిర్ పోర్ట్
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్
- ప్రధాని చిత్ర పటానికి పుష్పాభిషేకం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మామూనూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి రూ.450 కోట్లు మంజూరు చేసిన ప్రధాని మోడీకి బీజేపీ రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నాయకులతో కలిసి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పుష్పాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ ఒక ప్రధాన ప్రాంతీయ కేంద్రంగా మారడానికి అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. ఈ ప్రాజెక్ట్ వేగంగా ముందుకు సాగేలా చూసుకోవడంతోపాటు వాణిజ్యం, పర్యాటకం స్థానిక ఉపాధికి కొత్త అవకాశాలను తీసుకురావడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు. వరంగల్ విమానాశ్రయం నిర్వహణ తెలంగాణకు గేమ్–ఛేంజర్గా ఉంటుందన్నారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కిలో మీటర్ల ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుందన్నారు. ఇప్పటికే ఎయిర్ పోర్ట్ పరిధిలో 696 ఎకరాల భూమి ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమిలో కొంత రన్వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు రోడ్లు, భవనాల శాఖ వెల్లడించింది. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. హైదరాబాదుతో పాటు వరంగల్ నగరాన్ని కూడా ఉన్నత శ్రేణి నగరంగా తీర్చిదిద్దడం కోసం కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సారధ్యంలో విస్తృతంగా కృషి చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో రెండో రాజధానిగా వరంగల్ నగరాన్ని తీర్చిదిద్దడం కోసం దేశ ప్రధాని నరేంద్ర మోడీని, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని ఒప్పించి అభివృద్ధికి బాటలు వేసిన బీజేపీ కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఖిలా వరంగల్ లో..

వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 42వ డివిజన్ మామునూరులో ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి రూ.450 కోట్లు మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఖిలా వరంగల్ మండల అధ్యక్షులు తాళ్లపెల్లి అర్జున్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు బక్కి రంజిత్, రామోజు మోహనాచారి, మిట్టపెల్లి కపిల్, కర్నె రవీందర్, అరె కార్తీక్, చాపల నాగరాజు, దూడ పరమేష్, దుబ్యాల అశోక్, దారబోయిన అనిల్, కృతం రంజిత్, ముత్తినేని విజయ్ చందర్, గాదె రాకేష్, షేర్ల అనిల్, బోయిని రాజు, బౌరిశెట్టి రాజేష్, ఆవునూరి రంజిత్, తోట కృష్ణ, గూడూరు తిరుపతి రెడ్డి, పందిరి చందు, ఆకుతోట అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కళ సాకారం

- సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** మామూనూరు ఏయిర్ పోర్ట్ నిర్మాణానికి ప్రత్యేక చొరవతో అనేక సార్లు కేంద్ర మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చి, ఏయిర్ పోర్ట్ అథారిటీ అధికారులతో చర్చలు జరిపి ఏయిర్ పోర్ట్ నిర్మాణానికి ఉన్న అడ్డంకులను తొలగించి వరంగల్ ప్రజల చిరకాల కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ జూబ్లీహిల్లోని సీఎం నివాసంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి తదితరులు శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మామూనూరు ఏయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ త్వరితగతిన పూర్తి చేసి వెంటనే ఏయిర్ పోర్ట్ నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీలు, ఎమ్మెల్యేలు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం వీలైనంత తొందరలో ఏయిర్ పోర్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు విమానయన సర్వీసులను అందుబాటులోకి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దోమ్మాటి సాంబయ్య, మహబూబాబాద్ డీసీసీ అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శనివారం, మార్చి 01, 2025

# పరకాల పట్టణ అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం



**వరంగల్ వాయిస్, పరకాల :** మున్సిపల్ పరిధిలోని 4, 5వ వార్డులలో కార్యకర్తలు, ప్రజలతో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించింది. ఆ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ పాల్గొని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీల అమలు తీరును, బీసీ కులగణన మరియు ఏస్సీ వర్గీకరణ అమలు తీరును, ప్రభుత్వ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకుపోయే విధానాన్ని వివరించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పట్టణాన్ని విద్య, వైద్య, వ్యాపార రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం నుంకచి అనేక నిధులు తీసుకు రావడం జరుగుతుందన్నారు. పట్టణంలోని సీసీ రోడ్లు, డ్రైనేజీలు లేక అనేక ఇబ్బందులకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పరిష్కారం చూపెడతామని హామీ ఇచ్చారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నాయకత్వంలో పట్టణాన్ని అభివృద్ధి చేయడమే ఏకైక లక్ష్యంగా మేమందరం పనిచేస్తామని కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. 04, 5వ డివిజన్ కు సంబంధించి జరగబోయే అభివృద్ధి పనుల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల కుంకుమేశ్వర టెంపుల్ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు మడికొండ సంపత్, పంచగిరి జయమ్మ, నల్లెల్ల అనిల్, పసుల రమేష్, మాజీ ఎంపీపీ రామ్మూర్తి, చందుపట్ల రాఘవ రెడ్డి, డాక్టర్ మడికొండ శ్రీను, పావుశెట్టి వెంకన్న, దుబాసి వెంకటస్వామి, బుర్ర రాజమౌళి, గోనాథ్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పొరండ్ల వేణు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గడ్డం శివకుమార్, దామ రజిని రుద్రమ్మ ఎండియాకు పాషా శ్రీరాములు లక్ష్మణ్ మమత భద్రయ్య బొచ్చు జెమిని, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎండీ యాకుబ్, శంకర్, నర్సయ్య, ఎండీ రజియా సుల్తానా శ్రీను, ప్రశాంత్, 04, 5వ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# ఎంజీఎంలో రోగులకు పండ్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, దామెర:** దామెరలోని ఏకశిల ప్రైమ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి సీబీఎస్ఈ విద్యార్థులు ఎంజీఎం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యా సంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఏకశిల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి ఆదేశానుసారం సైన్స్ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎంజీఎం ఆసుపత్రిలో ఉన్న రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేయడం హర్షించదగ్గ విషయమని, పిల్లలకు సేవాభావం పెంపొందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సైన్సు ఉపాధ్యాయులు మణికుమార్, సుకన్య, సృజన్ కుమార్, ఉదయ్ కుమార్, కృష్ణంరాజు, వెన్నెల, విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్ ఇంచార్జ్ విజయ్ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కృష్ణన్ సేవలు చిరస్మరణీయం

## 4వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**వరంగల్ వాయిస్, హుజురాబాద్ :** హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయం ఆవరణలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య మాజీ ఉపాధ్యక్షులు, జాతీయ తపాలా ఉద్యోగుల సమాఖ్య మాజీ ఉన్నత కార్యదర్శి(ఎన్ఎఫ్ పీఈ )కామ్రేడ్ ఎం. కృష్ణన్ నాల్గవ వర్ధంతి కార్యక్రమాన్ని అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పోస్టుమాస్టర్ పి.అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ యు మహేందర్ మాట్లాడుతూ కామ్రేడ్ కృష్ణన్ 2021 మార్చి 1న కోవిడ్ తో మరణించడం వల్ల కేంద్ర ఉద్యోగ వర్గం, ముఖ్యంగా తపాలా ఉద్యోగులు ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని, వారు నిరంతరం ఉద్యోగ సమస్యలపైన, ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలపైన అలుపెరగని పోరాటం చేసే వారని, కేంద్ర ఉద్యోగుల క్యాడర్ రిస్ట్రక్చర్ అంశంపైన పోరాటం చేసి విజయం సాధించడంలో ముఖ్య భూమిక పోషించాడన్నారు. తన వ్యక్తిగత జీవితానికంటే సంఘ జీవితానికే అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చే వారని, వారితో కలసి పనిచేయడం ఎంతో అదృష్టమని, నేడు కేంద్ర ఉద్యోగులు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితులల్లో ఇలాంటి నాయకుడు లేకపోవడం ఉద్యోగ వర్గానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ గ్రూప్–సీ బ్రాంచ్ కార్యదర్శి జక్కు రజినీకాంత్, గ్రూప్–డీ రాష్ట్ర ఆర్గనైసింగ్ కార్యదర్శి బి.తిరుపతినాయక్, నాయకులు సీహెచ్ ప్రవీణ్, సమ్మి రాజు, మీస తిరుమలేష్, మొలుగురి శ్రీనివాస్, శివమ్, అనిల్, గౌరవ్, సంకటి హరీష్, సతీష్, స్వామి, రాజేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ రామ్‌కుమార్ రెడ్డికి ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో శనివారం మధ్యాహ్నం రాష్ట్ర ఆర్థోపెడిక్ అసోసియేషన్ అధ్యక్షుడు, కాకతీయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాటం రామ్ కుమార్ రెడ్డిని సంరక్ష హాస్పిటల్ యాజమాన్యం, చైర్మన్ డాక్టర్ దొడ్డ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ దొడ్డ రమేష్ కుమార్, వైస్ చైర్మన్ డాక్టర్ కాసర్ల తిరుపతిరెడ్డి, డాక్టర్ దిద్ది శ్రవణ్ కుమార్, డాక్టర్ అజిత్ మమ్మద్, డాక్టర్ బండెల మోహన్ రావు, డాక్టర్ హెచ్.సంధ్య, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ పొల నటరాజ్ తదితరులు సంయుక్తంగా డాక్టర్ కాటం రామ్ కుమార్ రెడ్డికి పూలమాలలతో, శాలువాలతో సత్కరించి మొమెంటో అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థోపెడిక్ అసోసియేషన్ కోశాధికారి డాక్టర్ దిడ్డి శ్రవణ్ కుమార్, ఈసీ మెంబర్లు డాక్టర్ కోడం రామ్మోహన్, డాక్టర్ దొడ్డ ప్రసాద్ రెడ్డిలను కూడా సన్మానించారు. పెద్ద ఎత్తున జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో డాక్టర్ కస్తూరి ప్రమీల, డాక్టర్ హరీష్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ చైత్ర, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ కలీం, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యుల సహకారంతో ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రయత్నిస్తామని తెలిపారు. డా.రమేష్ కుమార్, డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ అజిత్ ప్రసంగించారు.

# చేతి పంపు ఏర్పాటు



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** రాయపర్తి మండలం బాలు నాయక్ తండాలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి చేతి పంపు ఏర్పాటు చేయించారు. ఇటీవల తండా పర్యటనకు ఆయన వచ్చిన సందర్భంగా తమకు మంచి నీళ్లకు ఇబ్బందవుతుందని స్థానిక మహిళలు, ప్రజల వినతి మేరకు తక్షణమే ఆయన స్పందించి తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.25 వేల ఖర్చు పెట్టి బోరింగ్ వేయించి స్థానిక ప్రజలకు మంచి నీళ్ల సౌకర్యం కల్పించారు. స్థానిక మహిళలు మాట్లాడుతూ అడిగిన వెంటనే తమకు బోరింగ్ సౌకర్యం కల్పించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం బోరింగ్ ను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు లేతాకుల రంగా రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ బానోత్ జగన్, రూప్ సింగ్, బీమా, యాకూబ్, వీరన్న, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫొటోగ్రాఫర్ రఘుకు పరామర్శ



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** నమస్తే తెలంగాణ జిల్లా ఫొటోగ్రాఫర్ రఘు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా ఆయన ఇంటికి వెళ్లి టీయూడబ్ల్యూజే (హెచ్–143) నాయకులు పరామర్శించారు . పరామర్శించిన వారిలో TUWJ (H–143) జిల్లా నాయకులు మద్దినేని గుట్టయ్య, గాడిపెల్లి శేఖర్, భిక్షపతి, మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నల్లకుంట్ల కరుణాకర్, ఉపాధ్యక్షులు అమ్మటి వెంకన్న, రసూరి లక్ష్మయ్య, తప్పెట్ల రాజు, గుంటి శ్రీధర్, మొహమ్మద్ గౌస్, షేక్ యాకుబ్, సత్యనారాయణ, మోహన్, నవీన్, మనోహర్ తదితరులు ఉన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ మండల కమిటీ అధ్యక్షుడిగా అభిలాష్



**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహమ్మద్ యాసిన్, రాష్ట్ర అధ్యక్షుడు బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం జాతీయ మానవ హక్కుల కమిటీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ సునీల్ కుమార్, ఉపాధ్యక్షులు గంగుల అశోక్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హసన్ పర్తి మండలం అధ్యక్షుడిగా చవోటి అభిలాష్ ను నియమించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అభిలాష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ హెచ్ఆర్సీ సంస్థలో సభ్యుడిగా ఎల్లప్పుడూ రాష్ట్ర అధ్యక్షులకు సహకరిస్తామని సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తానని, పేద ప్రజల తరపున చట్టపరమైన ప్రక్రియలో మన హక్కుల ఉల్లంఘనను నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు.

# శంకర జ్యోతికి పీహెచ్‌డీ పట్టా



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని కోగిల్వాయి గ్రామానికి చెందిన జి.సరోజన–అదిరెడ్డి దంపతులకు 3వ పుత్రుడైన గట్ల అనిల్ రెడ్డి సతీమణి శంకరజ్యోతికి ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్ డీ పట్టా లభించింది. ఖమ్మం జిల్లాలోని ట్రైబల్ గురుకులం డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న శంకరజ్యోతికి గణితంలో A STUDY ON REGULAR DOMINATION IN LITACT GRAPHS అంశంపై సమర్పించిన పరిశోధన పత్రానికి పట్టా లభించింది. శంకర జ్యోతి మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లిలో తన విద్యను అభ్యసించారు. గణితంలో ఇబ్బందులు పడే వారికి సులభంగా అర్థమయ్యే విధంగా ఉండేలా చేయడమే లక్ష్యంగా పెట్టుకొని పీహెచ్ డీ పూర్తి చేసినట్లు శంకరజ్యోతి తెలిపారు. తనకు సహాయ సహకారాలు అందించిన ఉస్మానియా యూనివర్సిటీ గణిత విభాగంలోని ప్రొఫెసర్స్ కు, అలాగే అమ్మ, నాన్న పద్మావతి సోమిరెడ్డి, కుటుంబ సభ్యులకు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** వరంగల్ మామునూరు విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ తెలియజేస్తు విమానాశ్రయ అభివృద్ధి, నిర్వహణకు ఆమోదం తెలియజేస్తూ అనుమతులను మంజూరు చేసిన సందర్భంగా ఆత్మకూరు బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఓరుగల్లు విమానాశ్రయ ఏర్పాటుతో కనెక్టివిటీ పెరగడం వలన నూతన కంపెనీల ఏర్పాటు, ఉద్యోగ అవకాశాలు , ప్రాంతీయ అభివృద్ధి పెంపొందుతుందని, తెలంగాణ రాష్ట్రం, ఓరుగల్లు ప్రాంత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందుకు కృషి చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ లకు ఓరుగల్లు ప్రజానీకం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పైడాకుల అశోక్‌కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** బీసీ కోటాలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ పార్టీ నాయకత్వాన్ని శనివారం ఒక ప్రకటన లో కోరారు. అశోక్ బీసీల కోసం ఎంతో కష్టపడే వ్యక్తి అని అన్నారు. అశోక్ సామాజిక కార్యకర్త నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఎదిగాడని తెలిపారు. అశోక్ ములుగు నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా అందరితో కలిసిపోయే వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ములుగు జిల్లాలో అశోక్ కార్యకర్తలకు అండగా ఉన్నాడని, ములుగు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించే నాయకురాలు, రాష్ట్ర మంత్రి సీతక్క అడుగుజాడల్లో నడుస్తూ కరోనా కష్టకాలంలో ప్రజల కోసం నిరంతరం శ్రమించాడన్నారు. బీసీ కోటాలో అశోక్ కు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని ఆయన కోరారు.

# బాధిత కుటుంబాలకు నాగుర్ల పరామర్శ



**వరంగల్ వాయిస్, నడికూడ :** నడకూడ మండలంలోని నర్సక్క పల్లి గ్రామానికి చెందిన గోరంటల సమ్మక్క,తలగంప సారయ్య,చిరిక సమ్మక్క ఇటీవల మరణించగా శనివారం రోజున వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు జెండా రాజేష్,కౌడగాని నర్సింగరావు,నాగుర్ల సంతోష్,నాగుర్ల ధర్మారావు,వరికెల కిషన్ రావు,శ్రీధర్ రెడ్డి, చంద్రా రెడ్డి, కిషన్ రావు,దేవా రావు,శివరావు, దేవేందర్, నరేష్, బిక్షపతి, ఐలయ్య, సదయ్య పాల్గొన్నారు.

# పంటల బీమా పథకాన్ని అమలు చేయండి

■ రైతు సంఘం నేత కిషన్ రావు



**వరంగల్ వాయిస్, పరకాల :** రాష్ట్ర సర్కారు పంటల బీమా పథకాన్ని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఆర్డీఓ కు వినతిపత్రం సమర్పించారు. పంట బీమా ఆవశ్యకతను అందులో ప్రస్తావించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాలలో వరి పంట సాగులో ఉన్నదని, యాసంగి వరి పంటకు దోమ పోటు, అగ్గి తెగులు, వడగండ్ల వానలతో కోలుకోలేని విధంగా గతంలో రైతులకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని గుర్తు చేశారు. మామిడి పంట కూడా చాల సందర్భాలలో పంట కోసే ముందు పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉన్నదని వెల్లడించారు. పంటల బీమా పథకం అమలులో ఉంటే, రైతు.. ప్రభుత్వం దయాదాక్షిణ్యములపైన ఆధారపడాల్సిన అవసరం ఉండదని, హక్కుగా పూర్తి స్థాయిలో నష్ట పరిహారం పొందే వీలుంటుందని చెప్పారు. లేనిచో ప్రభుత్వం ఇచ్చే అతి తక్కువ పరిహారంతో సరిపెట్టుకొని అప్పుల పాలై పెద్ద ఎత్తున వడ్డి సంవత్సర కాలం కడుతూ నష్టపోవలిసి ఉంటుందని వివరించారు. ఇప్పటికే పంటలు ఎండుతున్నట్లు, రైతు ఆత్మహత్యలు అక్కడక్కడ జరుగుతున్నట్టు వార్తలు వస్తున్నవని, రాష్ట్రంలో రుణ మాఫీ పూర్తి స్థాయిలో అమలు కాక, రైతు భరోసా కోసం ఇంకెన్నాళ్లు ఎదురు చూడాలో తెలువని పరిస్థితిలో రైతులు దిగులుతో ఉన్నారని స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితిలో ప్రకృతి వికటించి పెద్ద ఎత్తున నష్టం జరిగినచో రైతు తట్టుకోలేడని ఆవేదనతో తెలిపారు. ప్రస్తుతానికి ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన అమలు చేసే అవకాశం లేనందున.. భవిష్యత్తులో పంట నష్టం పెద్ద ఎత్తున జరిగే అవకాశం ఉన్న వరి, మిరప మొక్కజొన్న మామిడి పంటల రైతులకు అండగా ఉండడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకొని పంటల బీమా పథకం అమలు పరిచే కంపెనీలతో చర్చలు జరిపి, వారిని ఒప్పించి అతి తక్కువ ప్రీమియంతో ఇప్పటి నుంచి పంటలు చేతికి వచ్చే వరకు పంటల బీమా పథకం అమలు చేయవలిసినదిగా విజ్ఞప్తి చేశారు. రైతును పూర్తి స్థాయిలో ఆదుకొనే చర్యలు వెంటనే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు సురావు బాపూరావు, లోనే సతీష్, కోడెం రవీందర్. తదితరులు రైతులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి లక్ష్య సాధనదిశగా కృషి చేయాలి

■ జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**వరంగల్ వాయిస్, ములుగు :** ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పార్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నంత శిఖరాలను అధిరోహించి సమాజం అభివృద్ధికి తోడ్పాడలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ట్రాన్స్ ఫామ్ స్కూల్స్, క్యాల్ కమ్ విద్యాశాఖ ములుగు సమన్వయంతో జిల్లాలోని 6 మండలాలలోని 20 పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న బాలబాలికలకు కెరీర్ ఫెయిర్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పాల్గొని బాలబాలికలకు ఉన్నత చదువు, కెరీర్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమని, జీవితంలో ఎదగాలంటే కమిట్ మెంట్, కాన్ఫిడెన్స్, ఫ్లెక్స్ బుల్టి ఈ మూడు విషయాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలని కష్టపడితే ఏదైనా సాధించవచ్చన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పర్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిగమించి సమాజం అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ ఫామ్ స్కూల్స్ నేహా రానా, ప్రతినిధులు, టీచర్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రతి దివ్యాంగుడికి యూడీఐడీ నెంబర్ జనరేట్ చేయాలి..

ప్రతి దివ్యాంగుడికి యూడీఐడీ నెంబర్ జనరేట్ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. శనివారం రాష్ట్ర సెర్ప్ సీఈఓ డి.దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిజేబిలిటీ ఐడీ జారీ, సోలార్ పవర్ ప్లాంట్ లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావుతో కలసి పాల్గొన్నారు. దివ్యాంగులకు యూడీఐడీ కార్డు జారీ ప్రక్రియ, తీసుకోవాల్సిన చర్యలు, సోలార్ విద్యుత్ ప్లాంట్ ల ఏర్పాటుకు ప్రణాళికలు, తదితర అంశాలపై చర్చించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. నూతనంగా యూడీఐడీ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రిలో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూడీఐడీ జనరేట్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ జగదీశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రోగ్రెస్ పాఠశాలలో వైభవంగా 'ఇన్నోవేటివ్ ఫెస్ట్ ఆఫ్ అటల్'



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రెడ్డి కాలనీలోని ప్రోగ్రెస్ పాఠశాలలో ఫిబ్రవరి 8న సైన్స్ డే వేడుకలను పురస్కరించుకొని 'ప్రోగ్రెస్ ఇన్నోవేటివ్ ఫెస్ట్ ఆఫ్ అటల్'అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ 86 ప్రాజెక్టులను ప్రదర్శనకు ఉంచారు. ఇందులో ఎలక్ట్రానిక్స్, ఫిజిక్స్, బయాలజీ విభాగాల్లో రూపొందించిన వినూత్న ప్రదర్శనలు తల్లిదండ్రుల మన్ననలు పొందాయి. విద్యార్థుల పరిశోధనా దృక్పథం, సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలకు స్నేహితులు, శ్రేయోభిలాషులు ప్రశంసల జల్లు కురిపించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మల్లాడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, "విద్యార్థుల్లోని సృజనాత్మకతను మరింత ప్రోత్సహిస్తే భవిష్యత్తులో అపూర్వ ప్రదర్శనలు రూపొందించగలరు"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



వరంగల్ నిట్ ప్రొఫెసర్ ఆంజనేయులు హాజరయ్యారు. హనుమకొండ ఎంఈఓ నెహ్రూ, జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాస స్వామి, హడూప్స ప్రెసిడెంట్ వర్ధమాన్ జనార్దన్, అడ్వైజర్ బుచ్చిబాబు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆశిష్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రోగ్రెస్ పాఠశాలలో అత్యాధునిక పరికరాలతో అటల్ టింకరింగ్ ల్యాబ్ ఏర్పాటు చేయడం గర్వకారణం. విద్యార్థులు ఉచితంగా దీని ప్రయోజనాలు పొందవచ్చు"అని వెల్లడించారు. విద్యార్థులతో కలిసి ప్రాజెక్ట్ పనిని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడం వారిలో పరిశోధనా భావజాలాన్ని పెంపొందించేందుకు దోహదం చేస్తుందని వైస్ ప్రిన్సిపల్ నాగరాజు ముదిరి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం విద్యార్థుల శాస్త్రప్రయాణానికి స్ఫూర్తినిచ్చేలా నిలిచిందని, ఇలాంటి వినూత్న కార్యక్రమాలు మరెన్నో జరగాలని తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
శనివారం, మార్చి 01, 2025

# రోడ్డు రోలర్ చోరీ..

- స్క్రాప్ దుకాణంలో సేల్
- వచ్చిన డబ్బులతో కేటుగాళ్లు పరార్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** సాధారణంగా బంగారు ఆభరణాలు, నగదు, సెల్ ఫోన్లు, వాహనాలు చోరీ చేయడం చూశాం.. కానీ, వెరైటీ కేటుగాళ్లు మాత్రం తమ రూటే సపరేటు అంటూ ఏకంగా రోడ్డు రోలర్ నే అపహరించి గుట్టు చప్పుడు కాకుండా స్క్రాప్ దుకాణంలో విక్రయించారు. వచ్చిన నగదుతో ఉడాయించిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. మహబూబాబాద్ పట్టణంలో తండ్రికొడుకులు ఎస్.కే బడేమియా, ఎస్.కే ఖాదర్, ఎస్.కే కరీంలు ఉమ్మడిగా స్క్రాప్ దుకాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఎం.ఎస్. కన్ స్ట్రక్షన్ సివిల్ రైల్వే కాంట్రాక్టర్ నాగపూర్ కు చెందిన మోహన్ మిశ్రా పేరుతో ఉన్న రోడ్ రోలర్ ను కేటుగాళ్లు చోరీ చేసి స్క్రాప్ దుకాణంలో రూ.2 లక్షల19 వేలకు విక్రయించారు. కేటు గాళ్లు దొంగలించిన రోడ్డు రోలర్ ను జేసీబీ సహాయంతో పట్ట పగలే తీసుక వచ్చి విక్రయించి వచ్చిన నగదుతో పలాయానం చిత్తగించడం గమనార్హం.



రోడ్డు రోలర్ ను షాపు యజమానులు గ్యాస్ కట్టర్ సహాయంతో ముక్కలు చేసే పనిలో నిమగ్నమవ్వగా అప్పుడే అసలు కథ ప్రారంభమైంది. వారికి ఒక ఫోన్ కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి మాట్లాడుతూ రోడ్ రోలర్ యజమానిని మాట్లాడుతున్నాను. ఇటీవల నా రోడ్డు రోలర్ చోరీకి గురైందని, చోరీ చేసిన నేరగాళ్ల నుంచి నా రోడ్డు రోలర్ ను మీరు కొనుగోలు చేశారని, చోరీకి గురైన రోడ్డు రోలర్ ను ఎలా కొనుగోలు చేస్తారని మీ పై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించి మరుసటి రోజు స్క్రాప్ దుకాణానికి తన అనుచరులతో వచ్చి షాప్ యజమానులను రోడ్డు రోలర్ విషయంపై నీలదీశాడు. దీంతో దుకాణ యజమానులు తమని మోసం చేసి విక్రయించారని లబుదిబోమంటూ ఆందోళన చెందుతున్నారు. రోడ్డు రోలర్ తస్కరించిన ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందితే రోడ్డు రోలర్ దొంగలించిన కేటుగాళ్లను పట్టుకొని కటకటాలు లెక్కిస్తారా? కేటుగాళ్ల మాయమాటలు నమ్మి రోడ్డు రోలర్ ను కొనుగోలు చేసిన స్క్రాప్ దుకాణ యజమానులపై కూడా చర్యలు చేపట్టి రోడ్డు రోలర్ పోగొట్టుకున్న బాధితుడికి న్యాయం చేస్తారో చూడాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# మీటర్ తిరగకుండా చేస్తామని వస్తే సమాచారం ఇవ్వండి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఇటీవల కాలంలో కొంతమంది వ్యక్తులు మీటర్ తిరగకుండా చేస్తామని వినియోగదారుల వద్దకు వచ్చి డబ్బులు తీసుకొని మీటర్ లోని కొన్ని వైర్లను కట్ చేయడం జరుగుతుందని మా దృష్టికి వచ్చిందని అలా చేయడం విద్యుత్ శాఖ పరంగా, చట్ట రీత్యా నేరంగా పరిగణించబడుతుందని ఇన్ స్పెక్టర్ అఫ్ పోలీస్ వి &ఏపీటీ ఎస్/పీఎస్ /వరంగల్ ఎస్.కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఇన్ స్పెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. ఇలా ఎవరైనా వస్తే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఇలా మీటర్ టాంపరింగ్ చేసినందుకు శనివారం హనుమకొండ చౌరస్తా లోగల రెడీమేడ్ బట్టల వ్యాపారి ఆడెపు నవీన్ పై హన్మకొండ పోలీసు స్టేషన్ లో క్రిమినల్ కేస్ నమోదు కావడం జరిగినదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు మీటర్ తిరగకుండా చేస్తామని ఎవరైనా వస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాని కోరారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్ వాయిస్, మడికొండ :** వరంగల్ మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన తరుణంలో వరంగల్ జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు శనివారం కడిపికొండ గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో దర్గా సొసైటీ మాజీ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్మెట వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి, జక్కుల సదానందం, కడిపికొండ గ్రామ పార్టీ అధ్యక్షులు కట్కూరి రమేష్, తరాలపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండీ బషీర్, కుమ్మరిగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు మాతంగి రవి, తరాలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, కుమ్మరిగూడెం గ్రామ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, కొత్తకొండ డైరెక్టర్ దామెరుప్పుల కోటి, రాంపేట గ్రామ గౌరవ అధ్యక్షులు ఎడ్ల రాజమల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, నక్కల యాదగిరి, అరుకాల కొమల, వెంకటస్వామి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కట్కూరి రేవంత్ వర్ధన్నపేట నియోజకవర్గం యూత్ వైస్ ప్రెసిడెంట్ బస్కే ప్రణయ్, కాజీపేట మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ భోగి కృష్ణ, 45వ డివిజన్ యూత్ అధ్యక్షులు దామెరుప్పుల హరి చందర్, యూత్ నాయకులు కంకణాల సాయిప్రేమ్ రెడ్డి, ప్రదీప్, రవి, దీపక్, రజినీకాంత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# 28న చలో ఢిల్లీని జయప్రదం చేయండి

➲ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గన్నారపు రమేష్




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మార్చి 28న చలో ఢిల్లీని జయప్రదం చేయండని బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గన్నారపు రమేష్ పిలుపునిచ్చారు. హనుమకొండ బాలసముద్రంలో ఏఐటీయూసీ కార్యాలయంలో శనివారం బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ జిల్లా సీపీఐ ప్రధాన కార్యదర్శి కర్ర భిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి జక్కు రాజ్ గౌడ్ అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్షుడు గన్నారపు రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 మాసాలు అవుతున్నప్పటికీ బోర్డుకు పాలకమండలం నియమించకుండా కాలయాపన చేస్తూ వస్తుందని మండిపడ్డారు. తక్షణమే గుర్తింపు కార్మిక సంఘాల సభ్యులతో బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని, బోర్డుకు సిబ్బందితో పాటు కనెక్షన్స్ కోసం స్పెషల్ టీంను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు నష్టపరిహారం అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. మార్చి 28న పార్లమెంటు ముందు భవన నిర్మాణ కార్మికులు ధర్నా 3000 మందితో ఉంటుందని, కాబట్టి చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కర్ర భిక్షపతి మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం 2018 నుంచి సంక్షేమం లేకుండా పాలకవర్గం లేకుండా కార్మిక శాఖ అధికారంతో నడుపుతూ సంక్షేమ బోర్డు నిధులను ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ మద్దెల ఎల్లేష్ , హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కు రాజు గౌడ్, రాసపల్లి కుమార్, సహాయ కార్యదర్శి బత్తిని సదానందం, మాలో శంకర్ నాయక్, సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, పూర్ణచందర్, కుడి స్వామి, బుర్ర సంపూర్ణ, అనిత, సుజాత, కవిత పాల్గొన్నారు.

# రామప్పను సందర్శించిన కేరళ బృందం



**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జాతీయ సమైక్యతను పెంపొందించడం కోసం, భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే లక్ష్యంగా ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాంలు నిర్వహించారు. దీనిలో భాగంగా కేరళ రాష్ట్రం నుంచి 27 మంది యువతి, యువకులు వరంగల్ కు రావడం జరిగింది. ఫిబ్రవరి 27 నుంచి మార్చి 3వరకు ఐదు రోజుల పాటు జరుగుతున్న ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం లో భాగంగా ప్రపంచ వారసత్వ సంపదలో చోటు దక్కించుకున్న చారిత్రక రామప్ప దేవాలయాన్ని నెహ్రూ యువ కేంద్ర సూపరెంటెంట్ బానోతు దేవిలాల్ పర్యవేక్షణలో శనివారం సందర్శించి, కాకతీయులు నిర్మించిన శిల్పకళా వైభవాన్ని చూసి తరించిపోయారు. అనంతరం లక్నవరం సరస్సు, వేలాడే బ్రిడ్జి, ప్రకృతి అందాలను చూసి ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నెహ్రూ యువ కేంద్ర ఇంచార్జి భాను, ఆర్గనైజర్లు వెల్దండ సురేష్, గాలి భిక్షపతిలు, కేరళ బృందం పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

■ బుర్ర దేవేందర్ గౌడ్



**వరంగల్ వాయిస్, నడికూడ :** నియోజకవర్గంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం నియోజకవర్గ శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం నడికూడ మండలంలోని పులిగిల్ల, రాయపర్తి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు బళ్లు రమేష్ , మారెం దేవేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను, దళితులను మోసం చేసిందని విమర్శించారు. నేడు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కుల గణనను పకడ్బందీగా నిర్వహించిందన్నారు. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల ప్రాతినిధ్యం పెరుగుతుందని వివరించారు. గత 30 ఏళ్లుగా పరిష్కారం కానీ ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దళిత కుటుంబాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెలుగులు నింపారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి కార్యకర్త గ్రామాల్లోని ప్రతి ఇంటికి చేరవేయాలని కోరారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడికూడ మండల సమన్వయ కమిటీ సభ్యులు చాడ తిరుపతిరెడ్డి, పర్నెం మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, పాడి కల్పన దేవి, పెద్దబోయిన రవీందర్, ఈర్ల చిన్ని, భాస్కరరావు, గోల్కొండ సదానందం, భోగం కమల, బొల్లె బిక్షపతి, కోడపాక కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తి మరువలేనిది

### ప్రముఖ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులు బాసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తల స్ఫూర్తి మరువలేనిదని, వారి ఆశ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని ప్రముఖ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. శనివారం ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మృతి చెందిన అమరవీరులకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఏర్పాటుచేసిన సంస్మరణ సభలో వారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం సుగుణాకర్ రాజు మాట్లాడుతూ మూడు దశాబ్దాల పోరాట చరిత్ర ఎమ్మార్పీఎస్ సొంతమన్నారు. వారి స్ఫూర్తితోనే వర్గీకరణ సాధించడం జరిగిందని ఆయన వివరించారు.

## చిట్యాల మండల కేంద్రంలో..



**వరంగల్ వాయిస్, చిట్యాల :** మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొడ్డ శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేసి మాదిగ అమరవీరులకు నివాళులర్పించారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మాదిగలకు అనుకూలంగా ఇచ్చిన వెంటనే ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఈ ఘనత మాదిగ అమరవీరులకే అంకితం చేస్తున్నారని తెలిపారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం మార్చి 1న మాదిగ అమరవీరుల దినోత్సవంగా పరిగణిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన మాదిగ అమరవీరుల సంస్కరణ సభను జరపాలని ఎమ్మార్పీఎస్ నేరెళ్ల ఓదెలు మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా నాయకులు జేరిపోతుల ఓదెలు, కటుకూరి మొగిలి మాదిగ, ప్రధాన కార్యదర్శి మాదిగ ఏబీఎస్ఎఫ్ జిల్లా నాయకులు గోల్కొండ సురేష్ మాదిగ, సీనియర్ నాయకులు పర్లపెల్లి కుమార్ మాదిగ, మామిడి లింగయ్య మాదిగ ఎర్రవెల్లి రాజు మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళి అర్పించారు.

## పరకాలలో..



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణ కేంద్రంలోని అమరధామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సిలువేరు ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకుశంకర్ మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేసి మాదిగ అమరవీరులకు నివాళి అర్పించారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల ఉద్యమ ప్రస్థానంలో ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు మాదిగలకు అనుకూలంగా ఇచ్చిన వెంటనే ఈ ఘనత మాదిగ అమరవీరులకే అంకితం చేస్తున్నారని తెలిపారని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం మార్చి 1న మాదిగ అమరవీరుల దినోత్సవంగా పరిగణిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ గ్రామాన మాదిగ అమరవీరుల సంస్కరణ సభను జరపాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు, పెయింటర్స్ అసోసియేషన్ నాయకులు ఎండీ రబ్బాని, బుస మొగిలి, మంద రవి, వెల్దండ రాజు, వక్కెలి కుమార్, కోకిల రమేష్ మాదిగ, అల్లూరి బాబు, నర్సింగం, రాంబాబు, వెల్దండ కిషన్, బుస్సా భద్రయ్య, బొచ్చు శేఖర్, నాగరాజు, వర్షం సదానందం, కోకిల సదానందం, బొచ్చు నాగరాజు, బబ్లు, బొమ్మకంటి మల్లేష్ మాదిగలు పాల్గొని మాదిగ అమరవీరులకు నివాళి అర్పించారు.

# ఘనంగా మాదిగ అమర వీరుల దినోత్సవం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ లో మాదిగ అమర వీరుల దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, జిల్లా ఇంచార్జి గుగ్గిళ్ల పీరయ్య మాదిగ పాల్గొని అమర వీరుల చిత్ర పటాలకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా దండోరా ఉద్యమం ద్వారా ఎస్సీ వర్గీకరణ కోసం గత ప్రభుత్వాలను ముచ్చెమటలు పట్టించారు. ఎస్సీ వర్గీకరణ కోసం అనేక మంది ప్రాణ త్యాగం చేశారు. వారి త్యాగాల ఫలితమే ఎస్సీ వర్గీకరణ కోసం చట్టం రాబోతుందని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహబూబాబాద్ పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా శేషం కిరణ్ కుమార్, పట్టణ అధికార ప్రతినిధి అంబాల కపిల్ సాయి, పట్టణ ప్రధాన కార్యదర్శి పడిశాల మహేందర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు పోలేపాక ఎల్లయ్య, ఎంఎస్పీ మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండీ రజియా, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పొలెపాక ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి, వీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, ఎంఎంఎస్ మహిళా జిల్లా సీనియర్ నాయకురాలు ఇనుగుర్తి మణి, ఎంఎస్పీ మహిళా జిల్లా అధికార ప్రతినిధి బోడ సుమిత్ర, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధికార ప్రతినిధి మంద సావిత్రి, ఎంఎస్పీ మహబూబాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పులి సోమయ్య, మండల ఇంచార్జి పులి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే మా ధ్యేయం



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** రైతుల సంక్షేమమే మా లోడి సాంఘిక సేవ స్వచ్ఛంద సంస్థ లక్ష్యమని సంస్థ కోఆర్డినేటర్స్ కిరణ్ రెడ్డి, ఎన్.వీరబాబు అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కలామ్స్ ఫౌండేషన్ వారి సూచనల మేరకు లోడి సాంఘిక సేవ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఫాదర్ ఇన్నారెడ్డి ఆదేశాల మేరకు నల్లకుంట (బతుకమ్మ చెరువు) కట్ట ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలామ్స్ పౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా లోడి సంస్థ కోఆర్డినేటర్స్ కిరణ్ రెడ్డి, ఎన్.వీరబాబు హాజరై మాట్లాడుతూ రైతుల సంక్షేమానికై మా సంస్థను ఏర్పాటు చేసి రైతులకు ఉపయోగపడే విధంగా పంట కాలువలను, చెరువు కట్టలను శుభ్రం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లోడి సంస్థ మండల కోఆర్డినేటర్ జనగాం రమేష్, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్షులు ఎండీ భాష మియా, గ్రామ పెద్దలు వట్టే తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఉడుగుల వెంకటేశ్వర్లు, మంద యాకన్న, ఆకుల రాజన్న, కలామ్స్ ఫౌండేషన్ లీగల్ అడ్వైజర్ ఉడుగుల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, కోశాధికారి పెల్లి ప్రభాకర్, గుల్లపల్లి స్వామి, కుక్కల సతీష్, రాజన్న,గుల్లపల్లి వెంకన్న, కసరబోయిన కట్టయ్య, రాజకుమార్, తోటకూరి కోటి, ఎండీ యాకూబ్, రహీం, ఆకుల ముత్యాలు, బుంబత్తుల రాజు, కుక్కల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫేర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** నగరంలోని గోపాల్ పూర్ లోని ఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా సైన్స్ ఫేర్ (విజ్ఞాన ప్రదర్శన) ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఆర్ జోనల్ ఇంచార్జి రమా సర్వానన్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులచే తయారు చేయబడిన 'సైన్స్ మోడల్స్' ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సరిత, బోదన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు ఎంపికైన ద్రాక్షాయణి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్) టెస్టులో చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చిలపాక ద్రాక్షాయణి ఎంపికైనట్లు హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. నాలుగేళ్ల పాటు సంవత్సరానికి రూ.12000 చొప్పున రూ. 48000 స్కాలర్షిప్ విద్యార్థికి కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతుందన్నారు. ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రతిభా పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేస్తుందని, ఎనిమిదో తరగతి చదువుతున్న ద్రాక్షాయణి ఎంపిక కావడం సంతోషకరమన్నారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థి ద్రాక్షాయణిని హెచ్ఎం జయతో పాటు, ఉపాధ్యాయులు శశిధర్, బాలాజీ రావు, ఎ.ఉదయ్ కుమార్, సీహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి. సుందర్, సతీష్ కుమార్, రమాదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న, జూనియర్ అసిస్టెంట్ జాహిద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

## ఆకట్టుకున్న విద్యాధరి విద్యార్థుల ప్రదర్శనలు



**వరంగల్ వాయిస్, గోపాల్ పూర్:** సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండలోని విద్యాధరి పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సైన్స్ ఫెయిర్ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు చేసిన ప్రదర్శనలను ప్రదర్శించి వాటి ఉపయోగాలను వివరించారు. విద్యార్థులు రంగు రంగులతో వేసిన సైన్స్ ఫెయిర్ ముగ్గు ఆకట్టుకోగా, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదర్శన లను పరిశీలించి పలు అంశాలపై విద్యార్థులను విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రదర్శనల అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎర్రబెల్లి అపర్ణ, వై వీ రావ్ విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు పవన్ రెడ్డి, రాజేందర్, చంద్రకళ, మహేష్, వాణి, సూర్య ప్రభ, రమేష్, మహేందర్, వేణుగోపాల్, వినయ్, సిబ్బంది పాల్గొన్నారు.


## విద్యార్థులు జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి ఆదేశానుసారం మండలంలోని ఆరు జిల్లా పరిషత్ పాఠశాలలు, కస్తూరిబా మోడల్ స్కూల్ పాఠశాలల్లో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల బాలికలకు జీవన నైపుణ్యాలను ప్రభుత్వ అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారులు వివరించారు. చెన్నారావుపేటలో హెచ్ఎం పాపమ్మ, ఇంచార్జి ఆఫీసర్, ఎంపీఓ శ్రీధర్ రాజ్, జల్లిలో హెచ్ఎం సరళ, ఇంచార్జి ఆఫీసర్ ఫైర్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, కస్తూర్బాలో ప్రిన్సిపాల్ జ్యోతి, ఇంచార్జి ఆఫీసర్ డిస్టిక్ వెటర్నరీ ఆఫీసర్ బాలకృష్ణ, మోడల్ స్కూల్లో హెచ్ఎం జ్యోతి, ఇంచార్జి ఆఫీసర్ ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీడీవో శ్రీవాణి, కోనాపురంలో హెచ్ఎం రవీందర్, ఇంచార్జి ఆఫీసర్ మోహన్ రావు, లింగాపురం హెచ్ఎం ఎండీ అబ్దుల్ సలీం, ఇంచార్జి ఆఫీసర్ ఎంఈఓ సరళ, పాపయ్యపేటలో హెచ్ఎం ప్రభాకర్ రావు, స్పెషల్ ఆఫీసర్ కిష్టయ్య, ఉప్పరపల్లి హెచ్ఎం టి.జయ, స్పెషలాఫీసర్ గోపాల్ రెడ్డి ఈ కార్యక్రమానికి సపోర్టింగ్ ఆఫీసర్లుగా, సిటిజన్ మండల అధ్యక్షుడు ఈగ సత్యనారాయణ, సాంబయ్య కుమారస్వామి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు జీవన నైపుణ్యాలకు పొందించుకోవాలన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా వాటిని తట్టుకుని సమయస్ఫూర్తితో జీవితంలో రాణించాలని కోరారు.



# వరుస ఛాన్స్‌లతో బిజీ బిజీ..




టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. చాలా మంది కొత్త భామలు తమ నటనతో పాటు అందచందాలతోనూ ప్రేక్షకులను కవ్విస్తున్నారు. అలాంటి ముద్దుగుమ్మల్లో కావ్య థాపర్ ఒకరు. ఈ ముద్దుగుమ్మ మోడలింగ్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఆతర్వాత హీరోయిన్ గా ఛాన్స్ లు అందుకుంది. టాలీవుడ్ లో కొత్త అందాలు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. కావ్య హీరోయిన్ గా తొలి సినిమా ఈ మాయ పేరేమిటో. ఈ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత ఏక్ మినీ కథ అనే సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమా డైరెక్ట్‌గా ఓటీటీలో రిలీజ్ అయ్యి మంచి టాక్ సొంతం చేసుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ సినిమాలు చేసింది. బిచ్చగాడు 2, ఈగల్, ఊరు పేరు భైరవకోన, డబుల్ ఇస్మార్ట్, విశ్వం సినిమాల్లో హీరోయిన్ గా నటించింది. ఇక ఈ అమ్మడు తన గ్లామర్ తో కుర్రకారును కట్టిపడేస్తుంది. సినిమాల రిజల్ట్ ఎలా ఉన్నా కూడా ఈ భామ తన అందచందాలతో మెప్పించింది. ఇప్పుడు ఈ అమ్మడు వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతోంది. సోషల్ మీడియాలోనూ సెగలు పుట్టించేలా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది కావ్య. తాజాగా ఈ చిన్నది షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




## కన్నప్ప నుంచి మరో టీజర్ రిలీజ్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. ఈ సినిమాలో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఈ చిత్రం. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ చేస్తున్న ఈ చిత్రం తాజాగా మరో టీజర్‌ను వదిలింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. ఈ సినిమాలో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఈ చిత్రం. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ చేస్తున్న ఈ చిత్రం తాజాగా మరో టీజర్‌ను వదిలింది. నాస్తికుడిగా ఉన్న కన్నప్ప శివ భక్తుడిగా ఎలా మారాడు అనే కథతో ఈ సినిమా రాబోతున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఇక టీజర్ చివరిలో రుద్రుడిగా ప్రభాస్ లుక్స్ గూజ్ బంప్స్ తెప్పించాయి. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్నారు. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు.

## ప్రత్యేక పాత్రలతో..



ఎన్నో సినిమాల్లో అద్భుతమైన పాత్రలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సూపర్ హిట్ సినిమాల్లో మంచి పాత్రలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె మరెవరో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా తనకంటూ మంచి క్రేజ్ సొంతం చేసుకున్న సురేఖ వాణి. ఆమె కూతరు సుప్రీత త్వరలోనే హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వనుంది. సుప్రీత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి మంచి క్రేజ్ ఉంది. తన వీడియోలు, ఫొటోలతో కుర్రాళ్లను కవ్విస్తుంది. అంతే కాదు ఈ మధ్య గ్లామర్ షోతో అభిమానులను కవ్విస్తుంది. హీరోయిన్స్ ను మించి తన అందాలతో మతిపోగొడుతోంది. త్వరలోనే ఈ చిన్నది హీరోయిన్‌గా సినిమా చేస్తుంది. మొనీమధ్యే అమర్ దీప్ హీరో గా ఓ సినిమాను అనౌన్స్ చేశారు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే మొదలైంది. త్వరలోనే ఈ సినిమా నుంచి అప్డేట్స్ ఇవ్వనున్నారు. ఇక తాజాగా సురేఖావాణి సుప్రీత వెకేషన్స్ కు వెళ్లారు. అక్కడి నుంచి గ్లామరస్ ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తున్నారు. సురేఖ వాణి, సుప్రీత ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అయ్యాయి. సుప్రీతా అందాలకు కుర్రాళ్ళు ఫిదా అయ్యారు. తాజాగా సుప్రీతా షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. తన అందాలతో కుర్రాళ్ళ మతిపోగొట్టింది ఈ చిన్నది.



## లైవ్ కన్సర్ట్ కోసం ఎదురుచూస్తున్నా:

ఆస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి లైవ్ కన్సర్ట్ చేయబోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. 'నా టూర్ ఎం.ఎం.కె' పేరిట ఈ కన్సర్ట్ చేయనుండగా.. మార్చి 22న సాయంత్రం 7గంటలకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఈ ఈవెంట్ ప్రారంభం కానుంది. అయితే ఈ వేడుకను సక్సెస్ చేయాలని కోరుతూ ఆయన తమ్ముడు దిగ్గజ దర్శకుడు రాజమౌళి ఒక వీడియో విడుదల చేశారు. ఈ వీడియోలో అభిమానుల నుంచి సపోర్ట్‌ను కోరారు. మార్చి 22 కోసం నేను చాలా ఆతృతగా ఎదురుచూస్తున్నాను. ఎందుకంటే ఆరోజు అన్నయ్య ఎం.ఎం. కీరవాణి కన్సర్ట్ ఉంది. ఈ కన్సర్ట్‌లో నా సినిమాలోని పాటలతో పాటు ఆయన సంగీతం అందించిన పాటలను పాడనున్నారు. నా డిమాండ్ ఏంటి అంటే ఆయన ఒ.ఎస్.టి (ఒరిజినల్ సౌండ్ ట్రాక్)లూ ఉండాలనేది నా డిమాండ్. ఎందుకంటే ఆయన రీ రికార్డింగ్ అద్భుతంగా ఉంటుంది. ఆయన పాటలు ఎంత ఫేమసో అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లు కూడా అంతే ఫేమస్. ఆ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌లను, ఒ.ఎస్.టి లను లైవ్‌లో ప్లే చేయాలని కోరుకుంటున్నా అంటూ రాజమౌళి చెప్పుకోచ్చాడు.

## మతిపోగొడుతున్న సీరత్‌కపూర్

రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది.. కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. 2015లో సందీప్ కిషన్ నటించిన టైగర్ చిత్రంలో నటించింది. ఇక ఆ తర్వాత కొలంబస్, రాజు గారి గది 2, టచ్ చేసి చూడు, ఒక్క క్షణం చిత్రాల్లో నటించింది. శర్వానంద్ హీరోగా నటించిన రన్ రాజా రాజా రన్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది క్రేజీ బ్యూటీ సీరత్ కపూర్. ఆ తర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది. రన్ రాజా రన్ సినిమా తర్వాత కొన్ని సినిమాలు చేసింది.. కానీ.. ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. ఆమె చివరిసారిగా మా వింత గాథ వినుమా సినిమాలో నటించింది. ఇక ఇటీవల హిందీలో మారిచ్ అనే క్రైం థ్రిల్లర్ లో నటించింది. సీరత్ కపూర్ కేవలం నటి మాత్రమే కాదు.. మంచి డాన్సర్ కూడా బాలీవుడ్ ఇండస్ట్రీలో కొరియోగ్రాఫర్ గా చేసిన సీరత్ కపూర్.. ఆ తర్వాత నటనపై ఆసక్తితో హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఇదిలా ఉంటే.. తాజాగా ఆమె షేర్ చేసిన లేటేస్ట్ గ్లామర్ ఫోటోస్ వైరలవుతున్నాయి. ఈ ఫోటోలకు నెటిజన్స్ ఫిదా అవుతున్నారు.



8

WARANGALVOICE

www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శనివారం, మార్చి 01, 2025

# ఒక్కో యూనివర్సిటీకి రూ.1,000 కోట్లు కేటాయించాలి

◆ పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారావు
◆ కేయూలో జనరల్ బాడీ సమావేశం




**వరంగల్ వాయిస్, కేయూ :** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల నిర్వహణ, అభివృద్ధి, నాణ్యమైన పరిశోధనలకు ఒక్కో యూనివర్సిటీకి రాష్ట్ర బడ్జెట్ లో రూ.1,000 కోట్లు కేటాయించాలని పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు డిమాండ్ చేశారు. శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం గెస్ట్ హౌస్ లో పీడీఎస్ యూ కేయూ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం కేయూ అధ్యక్షుడు బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరిపడ నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ఫలితంగా యూనివర్సిటీలు పూర్తిగా సంక్షోభంలో కూరుకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం పీడీఎస్ యూ కాకతీయ యూనివర్సిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా వి.కావ్య, ఉపాధ్యక్షులుగా గణేష్, వంశీ, సహాయ కార్యదర్శిగా యాదగిరి, నాగరాజు, శ్రీ చందన, కోశాధికారిగా సంగీత, సభ్యులుగా లోకేష్, ఫనింద్ర, శ్రీకాంత్, సాధన, శ్రీజ, సాత్విక, ఉమేష్, సౌమ్య, మౌనిక, చారి, స్వాతి, శివకుమార్, రాహుల్, పెరియార్, భాను, హరికృష్ణ, మల్లేష్, పృధ్విరాజ్, అక్షయ్ లను ఎన్నుకున్నారు.

# హైకోర్ట్ స్టాండింగ్ కౌన్సిల్‌గా జంగయ్య గౌడ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** న్యాయవాదిగా గత 30 సంవత్సరాలుగా ప్రాక్టీస్ చేస్తున్న ముద్దం జంగయ్య గౌడ్ ను తెలంగాణ హైకోర్టులో బీసీ వెల్ఫేర్ శాఖకు స్టాండింగ్ కౌన్సెలింగ్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసందర్భంగా జంగయ్య గౌడ్ ను వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తీగల జీవన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోన్యాయవాదులు కూనూరు రంజిత్ గౌడ్, విలసాగరం సురేందర్, సూరయ్య, రాజు పాల్గొన్నారు.

# రేపు ఉత్తములకు సన్మానం

## మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ ఆధ్వర్యంలో పద్మశాలి కవులు, కళాకారులు, రచయితలు, ఉత్తములకు ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే, వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ వన్నాల శ్రీరాములు తెలిపారు. హంటర్ రోడ్ లోని సత్యం కన్వెన్షన్ హాల్ లో మార్చి 2వ తేదీ ఉదయం 10.30 గంటలకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి హాజరు కానున్నట్లు వెల్లడించారు. అదే విధంగా కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ విశిష్ట అతిథిగా పాల్గొంటున్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ నగరంలోని పెరిక వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలను బోధించారు. డీఈఓగా అర్చన, ప్రధానోపాధ్యాయులుగా సుకుమార్ వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సోషల్ సబ్జెక్టు బోధనలో ప్రతిభ కనబరిచిన వరుణ్ సాయి, స్వస్తిక, సంజనలతో పాటు డీఈఓగా వ్యవహరించిన అర్చనను బీసీటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, ఉర్సు కాంప్లెక్స్ సోషల్ ఫోరం అధ్యక్షులు పెరుమాండ్ల సాంబమూర్తి నగదు బహుమతులను ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయుల పేరు పెట్టాలి

## అంతర్జాతీయ విమానాశ్రయంగా అభివృద్ధి చేయాలి

## బీఆర్ఎస్ నాయకుడు రాకేష్ రెడ్డి

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఓరుగల్లులో ఏర్పాటు చేయనున్న మామునూరు విమానాశ్రయానికి కాకతీయుల పేరు పెట్టాలని బీఆర్ఎస్ నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సాయంత్రం ఆయన ప్రెస్ నోట్ విడుదల చేశారు. అదే విధంగా డొమెస్టిక్ విమానాశ్రయంగా మార్చి చేతులు దులుపుకోకుండా అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ గా అభివృద్ధి చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరితంగా తెచ్చిన జీఎంఆర్ ఒప్పందమే ఓరుగల్లు ప్రజల ఇన్నాళ్ళ నిరీక్షణకు కారణం అన్నారు. ఇది కొత్తగా తెచ్చిన విమానాశ్రయం కాదన్నారు. ఉన్నదాన్ని మూత పడేసి పునరుద్ధరణ చేస్తున్న విమానాశ్రయం అని తెలిపారు. ఇన్నేళ్ళు కాంగ్రెస్ పార్టీ వరంగల్ కు చేసిన పాపానికి అంతర్జాతీయ విమానాశ్రయంగా చేసి కడుక్కోవాలని రాకేష్ రెడ్డి సూచించారు. ప్రకటనలు కాకుండా పని కూడా వేగవంతం చెయాలన్నారు.

# రాష్ట్ర పెరిక సంఘం లీగల్ అడ్వైజర్‌గా అల్లం నాగరాజు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ కు చెందిన ప్రముఖ న్యాయవాది అల్లం నాగరాజును తెలంగాణ పెరిక కుల సంఘం లీగల్ అడ్వైజర్ గా నియమించారు. గత 20 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ క్లిష్టమైన కేసులను కూడా తన వాక్చాతుర్యంతో పరిష్కరిస్తున్న అల్లం నాగరాజుకు మంచి పేరుంది. పెరిక కులస్తుల న్యాయ సంబంధమైన సమస్యలకు కూడా సలహాలు, సూచనలు ఇస్తూ వారికి అండదండగా నిలుస్తున్నారు. భవిష్యత్తులో రాష్ట్ర పెరిక కుల సంఘం న్యాయ సంబంధ విషయాలకు అల్లం నాగరాజు లీగల్ అడ్వైజర్ గా వ్యవహరిస్తారని రాష్ట్ర అధ్యక్షులు లింగయ్య తెలిపారు.

## FORM IV

Statement about ownership and other particulars about newspaper **WARANGAL VOICE** to be published inthe first issue every year after the last day of February.

1. Place of publication : WARANGAL
2. Periodicity of its publication : Daily
3. Printer's Name : **GADDAM KESHAVAMURTHY**
   Nationality : Indian
   Address : H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
4. Publisher's Name : **GADDAM KESHAVAMURTHY**
   Nationality : Indian
   Address : H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
5. Editor's Name : **GADDAM KESHAVAMURTHY**
   Nationality : Indian
   Address : H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
6. Names and addresses of individualswho own the newspaper and partners orshareholders holding More thanone per cent of the total capital :
   **GADDAM KESHAVAMURTHY,** Indian, H.NO. 4-7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.

I, **GADDAM KESHAVAMURTHY** hereby declare that the particulars given above are true to the best of myknowledge and belief.

Sd/- **GADDAM KESHAVAMURTHY**
Publisher

**Dt.01.03.2025**

# ఆర్టీఏ సభ్యులకు సన్మానం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఆలిండియా కాంగ్రెస్ కమిటీ నేషనల్ జాయింట్ కో-ఆర్డినేటర్ ఉల్లెంగుల యాదగిరి అధ్యక్షతన ఖమ్మం జిల్లా ఆర్టీఏ సభ్యులుగా గజ్జల్లి వెంకన్న, పెద్దపల్లి జిల్లా ఆర్టీఏ మెంబర్ గా మంథని సురేష్ లను శనివారం ఘనంగా సన్మానించారు. నాయి బ్రాహ్మణులను గుర్తించి తగు ప్రాధాన్యం ఇచ్చినందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా గంగపుత్ర సంఘం అధ్యక్షులు సాంబమూర్తి, హనుమకొండ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు శ్యామ్, రజక సంఘం వరంగల్, హనుమకొండ, కాజీపేట టౌన్ అధ్యక్షులు ఇల్లందుల సంతోష్, మేదర సంఘం జాయింట్ కన్వీనర్, జిల్లా ఉపాధ్యక్షులు మేదరి విశ్వనాథ్, పూసల సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు ముందుకొల్ల కిషన్, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పదవీకాలం పొడిగింపు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా ఆచార్య ఎస్. జ్యోతిని కొనసాగిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం శనివారం ఉత్తర్వులు జారీచేసారు. దీంతో ఆచార్య జ్యోతి మరో సంవత్సరం పాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. ఈ సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య జ్యోతిని అభినందించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com